ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శుక్రవారం 30 ఆగస్టు 2024





'ఇందిర మహిళా శక్తి'తో ఉపాధి

- బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించనున్న ప్రభుత్వం
- వాయిదాలు రెగ్యులర్‌గా చెల్లిస్తే వర్తించనున్న వీఎల్ఆర్
- జిల్లాలో ఈ ఏడాది ఏడు వేల యూనిట్ల లక్ష్యం
- కొనసాగుతున్న లబ్ధిదారుల ఎంపిక

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

మహిళలకు కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అనేక మంది మహిళలకు ఉపాధి లభించనున్నది. ఈ పథకం ద్వారా 12 రకాల యూనిట్లను గుర్తించారు. అందులో మహిళల ఆసక్తిని బట్టి యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా టీ-సెర్ప్ అధికారులు రుణాలు ఇప్పించనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లాలో 73 కోట్ల 34 లక్షల 58 వేల రూపాయల విలువైన ఏడు వేల యూనిట్లను నెలకొల్పి 7,501 మంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించనున్నారు. జిల్లాలో 14 మండలాలు ఉండగా, 450 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. ఇందులో 10,941 స్వశక్తి సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘంలో 10 మంది నుంచి 15 మంది వరకు మహిళలు సభ్యులుగా ఉన్నారు. సదరు మహిళలు నెల నెలా పొదుపు చేయడంతో పాటు డీఆర్‌డీఏ ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు పొందుతున్నారు. బ్యాంకు లింకేజీ కింద ఐదు నుంచి 10 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం గ్యారంటీగా ఉండి రుణాలు ఇప్పిస్తున్నది. తీసుకున్న రుణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వరకు జీరో వడ్డీ, ఆపై తీసుకునే రుణాలకు పావలావడ్డీ వర్తింప జేస్తున్నారు. ఈ రుణాలను సంఘాల పేరిట మంజూరు చేయనున్నారు. నెలనెలా బ్యాంకు వడ్డీతో సహా వాయిదాలు చెల్లిస్తుంటారు. మధ్య మధ్యలో ప్రభుత్వం వడ్డీ డబ్బులను మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ రుణాలతో మహిళలు సమూహంగా గానీ వ్యక్తిగతంగా గానీ డబ్బులు తీసుకుని స్వయంఉపాధి యూనిట్లు నెలకొల్పుకోవాల్సి ఉంటుంది. కానీ మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను పంచుకుని కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నారు. నెలనెలా వాయిదాలు చెల్లిస్తున్నారు. అలాగే స్త్రీనిధి బ్యాంకు ద్వారా కూడా వ్యక్తిగతంగా రుణాలు పొందే అవకాశం కల్పించారు. ఈ రెండింటి ద్వారా పొందుతున్న రుణాలతో ఎలాంటి స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పడం లేదని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చింది. స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పే వారికి మాత్రమే రుణాలు ఇప్పిస్తుంటారు. ఈ రుణాలను సంఘ పరంగా గాకుండా వ్యక్తిగతంగా ఇవ్వనున్నారు. మహిళాశక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు కావాలంటే స్వశక్తి సంఘంలో సభ్యురాలై ఉండాలి. తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తే వడ్డీ లేని రుణం (వీఎల్ఆర్) పథకం వర్తించనున్నది.



ముత్తారంలో ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ (ఫైల్)

12 రకాల యూనిట్ల గుర్తింపు..

మైక్రో ఎంటర్ ప్రైజెస్, కుట్టు కేంద్రాలు, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల ఫారాలు, సంచార చేపల విక్రయాలు, మిల్క్ పార్లర్లు, మీసేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాంటీన్లు, ప్లాస్టిక్ వెస్టేజీ శుద్ధి కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశం కల్పించారు. ఆయా రకాల యూనిట్ల మంజూరుకు లక్ష్యాలను కూడా నిర్ధేశించారు. 64 కోట్ల 38 లక్షల 25 వేల వ్యయంతో 5,653 మైక్రో ఎంటర్‌ప్రైజెస్ యూనిట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కోటి 62 లక్షల 40 వేల రూపాయలతో 29 కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నాలుగు కోట్ల 50 లక్షలతో 500 యూనిట్ల పాడి గేదెలను కొనుగోలు చేయాలని, 97 లక్షల 50 వేల రూపాయలతో 650 పెరటి కోళ్ల యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 37 లక్షల 83 వేల రూపాయలతో 13 పౌల్ట్రీ ఫారం యూనిట్లు, 10 లక్షలతో ఒక సంచార చేపల విక్రయానికి వాహనం కొనుగోలు చేయనున్నారు. లక్షా 90 వేలతో ఒక మిల్క్ పార్లర్ యూనిట్, 67 లక్షల 50 వేల రూపాయలతో 27 మీ సేవా కేంద్రాల యూనిట్లను ఏర్పాటు చేయాలని, 31 లక్షల 20 వేల రూపాయలతో ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్, 80 లక్షల రూపాయలతో నాలుగు క్యాంటీన్లను, ఎనిమిది లక్షలతో ఒకటి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రం, రెండు కోట్ల 40 లక్షల రూపాయలతో 60 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్వయం ఉపాధి కోసం టి సెర్ప్ అధికారులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి యూనిట్ నెలకొల్పనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన లక్ష్యానికి మించి దరఖాస్తులు వచ్చినా కూడా మీసేవా కేంద్రాలు మినహా రుణాలు మంజూరు చేయించనున్నామని టి సెర్ప్ అధికారులు పేర్కొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే


రైల్వే జీఎంకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 29: సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంలో గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఆర్‌అండ్‌బీ, రోడ్డు డెవలప్మెంట్ ఛైర్మన్ రావ్ రెడ్డి, ఎంపీలు కిరణ్ కుమార్‌రెడ్డి, బాలరాం నాయక్‌లతో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌ను కలిశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు తొందరగా పూర్తిచేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు కునారం రైల్వే గేటు వేసినప్పుడు సుమారు గంట పాటు ప్రయాణికులు ఎదురుచూడాల్సి వస్తోందని, వందలాది వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణనాన్ని తొందరగా పూర్తి చేయాలని కోరారు. రైల్వే జీఎం సానుకూలంగా స్పందిచారని త్వరలోలోనే నిర్మాణలు పూర్తి చేస్తామని హామీ ఇచారని ఎమ్మెల్యే తెలిపారు.

గంజాయి విక్రయించే వారిపై పీడీ యాక్టు: సీపీ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, ఆగస్టు 29: గంజాయిని రవాణా చేసినా, సరఫరా, విక్రయించే వారిపై కేసులతో పాటు పీడీ యాక్టు నమోదు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల సబ్‌డివిజన్ ఏసీపీ, సీఐ, ఎస్‌హెచ్‌వోతో సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విచారణలో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి ప్రణాళికా ప్రకారం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ 100 కాల్స్‌పై తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలన్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి వివరించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేర పరిశోధనలు, నేరా నియంత్రణలో ఎంతో ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. సైబర్ బాధితులు కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బును త్వరగా బాధితుల ఖాతాల్లోకి చేరే విధంగా కృషిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు, ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి సమస్య పరిష్కారానికి చూడాలన్నారు. గ్యాంబ్లింగ్, గుట్కా, గంజాయి, పేకాట, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు తమతమ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులు అదుపులో ఉండేలాగా చూడాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారు లు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిరాల ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, మంచిర్యాల సబ్‌డివిజన్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

3 నుంచి నంబర్ ప్లేట్స్‌పై స్పెషల్ డ్రైవ్

- సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, ఆగస్టు 29: వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా ఉండాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్‌కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనాల నంబర్ ప్లేట్స్‌పై స్పెషల్ డ్రైవ్ సెప్టెంబరు 3 నుంచి నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్హతలేని వాహనాలపై ఉండే ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్లు ఉంటే తొలగించాలని, వాహనాలకు బ్లాక్ ఫిల్మ్‌లు తొలగించాలన్నారు. వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేసిన వాటిని, సైరన్‌లు సెప్టెంబరు 2లోపు తొలగించాలని సూచించారు. 3 నుంచి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జరిమానాలు, వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

గోదావరిఖనిలో పోలీసుల తనిఖీలు

కోల్‌సిటీ, ఆగస్టు 29: గోదావరిఖని బాహుజీనగర్‌లో గురువారం తెల్లవారుజామున వన్‌టౌన్ పోలీసులు నిర్బంధ తనిఖీలు జరిపారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ సోదాలు జరిపారు. 60 మంది పోలీసులు కాలనీలోని వివిధ ప్రాంతాల్లోని ఇళ్లలో సోదాలు జరిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను గుర్తించేందుకు నార్కోటిక్ శిక్షణ పొందిన డాగ్స్‌ను వినియోగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి మత్తు పదార్థాలు వినియోగించరాదని, గంజాయి, డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా వ్యవహరించాలని సూచించారు. యువతీయువకులు సోషల్ మీడియాపై జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు అప్‌లోడ్ చేయవద్దన్నారు. సైబర్ నేరస్థుల ట్రాప్‌లో పడవద్దన్నారు. ఇలాంటి సైబర్ ట్రాప్‌లో పడి ప్రేమ పేరుతో యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు వీరిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహంకాళి స్వామి, అధికారులు పాల్గొన్నారు


కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

రేపు రామగుండానికి ఉప ముఖ్యమంత్రి 'భట్టి' రాక

పెద్దపల్లి/గోదావరిఖని ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం రామగుండంలో పర్యటించనున్నారని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి మేరకు రామగుండంలో బీ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్ర స్థాపన, సింగరేణి మేడిపల్లి ఓసీపీలో సంప్ స్టోరేజీ పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదిత స్థలాలను ఆయన పరిశీలించనున్నారు. ఉదయం హెలికాప్టర్‌లో రామగుండం పోలీస్ కమిషన రేట్‌కు చేరుకుని అక్కడి నుంచి రామగుండం పట్టణంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రానికి వెళ్లను న్నారు. అక్కడ జెన్‌కో, సింగరేణి సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించాలనే ప్రతిపాద నలపై ఆ యన పరిశీలన చేయనున్నారు. అనంతరం మేడిపల్లి ఓసీపీలో సుమారు రూ.3వేల కోట్ల వ్య యంతో రూ.500మెగావాట్ల సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదనల గురించి పరిశీలి స్తారు. ఈ మూతపడిన ఓసీపీ క్వారీలో 0.5టీఎంసీల నీటి నిల్వ ఉండడం, పక్కనే సుందిళ్ల బ్యారేజీ నీరు అందుబాటులో ఉండడంతో ఇందులో జల విద్యుత్‌కు సింగరేణి ప్రతిపాదన చేసింది. ఇప్పటి వరకు థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల్లో ఉన్న సింగరేణి మొదటి సారిగా సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌ను ప్రతిపాదిస్తుంది. సింగరేణి ఆధ్వర్యంలో తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం గోదావరి ఖని మెయిన్ చౌరస్తాలో రామగుండం నగరపాలక సంస్థ, సింగరేణి ఆధ్వర్యంలో రూ.150కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. అమృత్ పథకంలో రూ.88.5కోట్ల వ్యయంతో ఎస్‌టీపీల నిర్మాణం చేయనున్నారు. అలాగే రూ.57కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో నగరంలో సీసీ రోడ్లు, ప్రధాన నాలా ఆధునీకరణ, మీడియన్ డెవలప్‌మెంట్, సెంట్రల్ లైటింగ్, మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణ పనులకు, సింగరేణి ఆధ్వర్యంలో కాలనీల్లో రూ.5కోట్లతో కాలనీల్లో 23కిలో మీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు.


రామగుండం కమిషరేట్ హెలీ ప్యాడ్ వద్ద పరిశీలన జరుపుతున్న అధికారులు

మండలస్థాయి క్రీడల ఎంపిక పోటీలు

జూలపల్లి, ఆగస్టు 29: మండలం కేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల ఆవరణలో సెప్టెంబరు 3, 4 తేదీల్లో ఆయా గ్రామాల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో కవిత తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడల అథ్లెటిక్ ఎంపిక పోటీలను సెప్టెంబరు 3న బాలికలకు అలాగే 4న బాలురకు వేర్వురుగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. 14, 17 సంవత్సరముల లోపు విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. క్రీడల పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల విద్యార్థులు తమ పుట్టిన తేదీ, స్టడీ సర్టిఫికెట్ల ధ్రువీకరణ పత్రాలతో రావాలని ఎంఈవో సూచించారు.

ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి

పెద్దపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫొటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామపంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా వార్డుల పోలింగ్ కేంద్రాలతో పాటు ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. బ్యాలెట్ బాక్సులను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు నిర్వహిం చాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలు అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసర మైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రిసోర్స్‌పర్సన్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి శిక్షణకు పంపాలని అన్నారు. కాన్ఫరెన్సు లో కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, డీపీవో ఆశాలత, ఆర్‌డీవోలు బి గంగయ్య, వి హనుమానాయక్, అధికారులు పాల్గొన్నారు.

పశుగణనను విజయవంతంగా నిర్వహించాలి

పెద్దపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పశుగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తెలిపారు. గురువారం ఆమె తన చాంబర్‌లో 21వ అఖిల భారత పశుగణనకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని సెప్టెంబరు 1 నుంచి డిసెంబరు 31 వరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి ఐదేళ్లకోసారి పశుగణన నిర్వహిస్తారని తెలిపారు. సరైన పశుగణన సమాచార లభ్యత సరైన ప్రణాళికల తయారు చేయుటకు, సంక్షేమ కార్యక్రమాల రూపొందించుటకు, దానికి అనుగుణంగా నిధులు కేటాయించుటకు దిక్సూచి నిర్దేశించడానికి ఈ నివేదిక ఆధారమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి శంకర్, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: విద్యుత్‌ను చౌర్యం చేస్తూ ట్రాన్స్‌కో విజి లెన్స్ పోలీసులకు పట్టుబడిన కేసులో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మం డలం పెద్దంపేట గ్రామానికి చెందిన కాంపెల్లి శంకర్‌కు పెద్దపల్లి జిల్లా సెషన్స్ కోర్టు 14,749 రూపాయల జరిమానా లేదా 3 నెలల సాధారణ జైలు శిక్షను విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలె న్స్ సీఐ ఎండీ షాదుల్లాబాబా తెలిపారు. ప్రజలు విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దని ఆయన కోరారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య


నవీన్(ఫైల్)

వేములవాడ రూరల్, ఆగస్టు 29: మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఓ యువకుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హన్మాజీపేట గ్రామానికి చెందిన వికృతి నవీన్(27) అనే యువకుడు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తండ్రి శేఖర్, తల్లి లక్ష్మిలు బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూడు రోజుల్లో 13 ఆవులు మృతి


మృతి చెందిన ఆవులు

తిమ్మాపూర్, ఆగస్టు 29: ఇటీవల పట్టుకున్న ఆవుల్లో మూడు రోజుల్లోనే 13 మృతి చెందాయి. కొందరు అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం 48 ఆవులను, బుధవారం 24ఎద్దులు, 4 ఆవులను ఎల్ఎండీ పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుకున్నారు. పట్టుకు న్న పశువులను ఎల్ఎండీ కాలనీలో గల గిరిజా గోశాల ప్రాంగణానికి తరలించారు. పట్టుబడ్డ ఆవుల్లో అస్వస్థతకు గురై మంగళవారం 6, బుధవారం 4 ఆవులు మృత్యువాత పడ్డాయి. గోశాల సమీపంలోకి తరలించిన అధికారులు మాత్రం వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేయడంతో గురువారం కూడా మరో 3 ఆవులు మృతి చెందాయి. మంగళవారం పట్టుకున్న ఆవులకు పశువైద్యా శాఖ అధికారులు, సిబ్బంది చికిత్స అందించారు. గోశాలకు తరలించిన ఆవులను పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పట్టుకున్న పశువులకు మేత వేయడం, నీటిని అందించడం, చికిత్స అందించడంలో నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాయని చెబుతున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, మండల వైద్యాధికారి మౌనిక, సిబ్బంది గురువారం గోవులను పరిశీలించి వాటిని చికిత్స అందించారు.

మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడు


గొంతు కోసుకున్న ఖాజా

వేములవాడ, ఆగస్టు 29: మద్యం మత్తులో ఓ యువకుడు గొంతు కోసుకున్న సంఘటన గురువారం వేములవాడలో జరిగింది. స్థానిక జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఖాజా అనే యువకుడు మద్యం మత్తులో బీరు సీసాతో గొంతు కోసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బ్లూకోల్ట్స్ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని కాజాను 108లో తిప్పాపూర్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్‌కు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు పోలీసులు ఆరా తీస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత


స్వాధీనం చేసుకున్న బియ్యం

ముస్తాబాద్, ఆగస్టు 29: అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ వద్ద బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా అక్రమంగా మూడు ఆటోల్లో తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకుని మూడు ఆటోలను సీజ్ చేసి, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన వ్యాన్

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: మండల శివారులోని పెంచికల్‌పేట సమీపం లోని అన్నదాత సీడ్స్ వద్ద కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ఆటోను వ్యాన్ ఢీకొట్టిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వరంగల్ వైపు వెళ్తున్న ఓ ఆటోను వెనుక నుంచి డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు మెలుగు పూర్ణచందర్ తన వాహనాన్ని నిలిపి 108కు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టిన కారు


ధ్వంసమైన కారు

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న మూల మలుపు వద్ద బుధవారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టింది. అదు పు తప్పిన కారు వేగంగా వచ్చి కళా శాల పక్కన ఉన్న ఇంటి మెట్లను ఢీకొట్టి నిలిచిపో యింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. బ్లూకోల్ట్స్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకు న్నారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు మద్యం మత్తులో ఉండడం మూలంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీ సులు భావిస్తున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- రూ.3 లక్షల విలువైన ఆభరణాలు అపహరణ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఇంటికి తాళం వేసి ఉన్న రాణవేణి దర్గవ్వ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడారు. ఇంటి తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించిన చోరులు బీరువా వద్ద ఉన్న తాళాలను తీసుకుని తెరిచారు. భద్ర పరిచిన రూ 3 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ10 వేల నగదును అపహరించుకుపోయారు. తిమ్మాపూర్‌లోని దర్గవ్వ తన సమీప బంధువు ఇటీవల మృతి చెందడంతో మూడు రోజుల కిందట ఇంటి కి తాళం వేసి వెళ్లారు. గురువారం వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులకొట్టి కనిపించింది. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. వేలిముద్రల నిపుణులు నమూనాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	7,534	4,375	80.5	59.766
ఎల్లంపల్లి	2,061	8,730	20.175	16.740
మిడ్ మానేరు	6,300	21,000	27.54	16.43
ఎల్ఎండీ	14.839	239	24.034	10.663

రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, ఆగస్టు 29: రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో నడుచుకొని జీవితాలను సరిదిద్దుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవ రణలో వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్, బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు నేరాలలో నింది తులుగా ఉండి రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు అధికారులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని, హాజరుకాని పక్షంలో వారిని బైండోవర్ చేస్తామన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్‌ను తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవస రమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూ తనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలకు కమిష నర్ల పోస్టులను మంజూరు చేయకుండా కేవలం మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. దీంతో ప్రతి మున్సిపా లిటీలో కమిషనర్‌కు చెల్లించాల్సిన సాలరీ ము న్సిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించడంతో అరకొర నిధులు సమకూర్చు కునే మున్సిపాలిటీలపై ఆర్థిక భారం పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ లు రాష్ట్ర వ్యాప్తంగా 84 ఉన్నాయని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మున్సిపాలిటీలో సాధారణ నిధులు, కనీసం పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొనేందు కు కూడా నిధులు కొరత ఉన్న పరిస్థితుల్లో ప్రతి నెలా దాదాపు రూ.2లక్షలు కేవలం మున్సిపల్ కమిషనర్ వేతనం కోసం వెచ్చించడడం బాధాకరం అన్నారు. ఈ మేరకు 84 మున్సిపాలిటీలకు కమిషనర్ పోస్టుల మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

భూ కబ్జాలకు పాల్పడుతున్న ఒకరి అరెస్ట్



మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ, ఆగస్టు 29: భూ కబ్జాలకు పాల్ప డుతున్న ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించా మని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. గురువారం వేములవాడలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడు తూ జీవనోపాధి కోసం కొంతకాలంగా వేముల వాడలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న సాం ధారికారి వీణకు తన అత్తగారి ఊరైన జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోచివాడలో ఇల్లు ఉంది. వీణ అత్తగారు ఇల్లును అమ్మడానికి ప్రయ త్నిస్తున్న తరుణంలో ఒటారికారి భూమేశ్ అనే వ్యక్తి తెలుసుకొని మాయమాటలు చెప్పి ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఏఎస్పీ తెలిపారు. అనంతరం భూమేశ్ ఆ ఇల్లును 45 లక్షల రూపా యలకు ఇతరులకు అమ్మాడని తెలుసుకున్న వీణ డబ్బులు అడగగా చాలా రోజులు తిప్పించుకొని 20 లక్షలు మాత్రమే ఇచ్చాడని తెలిపారు. మిగతా డబ్బుల కోసం భూమేశ్‌ను అడుగుతున్నప్పటికీ తనకు రెండు లేదా మూడు లక్షలు ఇస్తేనే మిగతా డబ్బులు ఇస్తానని డిమాండ్ చేశా డని తెలిపారు. లేదంటే చంపుతానని కూడా బెదిరించారని పేర్కొన్నారు. వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి భూమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. ఒటారికారి భూమేశ్ చేతిలో మోసపోయిన బాధితులు కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ పరిధిలో ఉన్నారని వారు నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కోరుట్ల, ఆగస్టు 29: పట్టణంలోని పశువైద్య కళాశాల సమీపంలో జాతీ య రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీ వ్ర గాయాలయ్యాయి. కోరుట్ల పట్టణం నుంచి ఫిరోజ్, ఫిరోజ్ ఖాన్ అను పశు వైద్య కళాశాల విద్యార్థులు ద్విచక్ర వాహనంపై కళాశాలకు వెలుతు న్నారు. మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన ఎనుగు గం గారెడ్డి అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై కోరుట్లకు వస్తున్నాడు. పశువైద్య కళాశాల సమీపంలో ఉన్న రోడ్డు క్రాసింగ్ వద్ద రెండు వాహ నాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గంగారెడ్డికి ఫిరోజ్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను ప్రత్యేక వాహనం ద్వారా కోరుట్ల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం గా ఉండడంతో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించినట్లు తెలిసింది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఒకరిపై కేసు నమోదు

గంభీరావుపేట, ఆగస్టు 29: గంభీరావుపేటలో డీజే సౌండ్స్ పెట్టి ప్రజ లను ఇబ్బందికి గురిచేస్తున్న కామారెడ్డికి చెందిన గురిజాల చందుపై కేసు నమోదు చేసి అతని డీజే సిస్టం, ట్రాలీ ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. డీజే సౌండ్ సిస్టం ఎవరైనా పర్మిషన్ లేకుండా ఉపయోగించి ప్రజల కు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

మల్లాపూర్, ఆగస్టు 29 : మండలంలోని మొగిలిపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పోతూరి శివరామకృష్ణ(30) మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామా నికి చెందిన పోతూరి శివరామకృష్ణ ద్విచక్ర వాహనంపై మండలంలోని ధాంరాజుపల్లికి వచ్చాడు. తిరిగి గ్రామానికి వెళ్తున్న క్రమంలో మొగిలి పేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహ నం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో శివరామకృష్ణ తీవ్ర గాయాలపా లయ్యాడు. చికిత్స కోసం నిజామాబాద్ ఆసపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. శివరామకృష్ణ తండ్రి పోతూరి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.7,550 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, ఆగస్టు 29: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర .7,550 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు తొమ్మిది మంది రైతులు 94క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,550, కనిష్ఠ ధర 6,900 రూపాయలు చెల్లించారు.

కారు షోరూంలో రూ.3.60 లక్షలు చోరీ

-మరో దాంట్లో దొంగతనానికి యత్నం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: కరీంనగర్‌లో కారు షోరూంలను దొంగలు లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి దొంగలు రెండు కారు షోరూంలలో చొరబడి ఒక షోరూంలో నగదును దొంగిలించుకుపోయారు. కోతిరాంపూర్‌లోని మాలిక్ కియా షోరూం వెనుక వైపున చిన్న తలుపునకు వేసిన తాళం పగులగొట్టిన దొంగలు లోపలికి చొరబడ్డారు. అనంతరం క్యాష్‌కౌంటర్ లాకర్‌లో భద్రపరిచిన 3 లక్షల 60 వేల రూపాయల నగదును ఎత్తుకుపోయారు. బుధవారం రాత్రి 8 గంటలకు నిర్వాహకులు క్యాష్‌కౌంటర్‌లో నగదు భద్రపరచి షోరూం మూసివేసి ఇళ్లకు వెళ్లారు. షోరూం సెక్యూరిటీ సిబ్బంది గురువారం ఉదయం తాళాలు తెరచి లోపలికి వెళ్ళగా వెనుక డోర్ తెరచి ఉంది. దీంతో షోరూం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీకొండ శ్రావణ్‌కు సమాచారం అందించారు. వెంటనే షోరూం నిర్వాహకులు వచ్చి చూసే సరికి క్యాష్‌కౌంటర్‌లోని నగదు కనపడలేదు. ఈ మేరకు కరీంనగర్ ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలి ముద్రలు, ఇతర ఆధారాలను సేకరించి సీసీ కెమెరాలను పరిశీలించి విచారణ జరుపుతున్నారు. కాగా కియాకారు షోరూం పక్కనే ఉన్న గ్రీన్‌హోండా షోరూంలో కూడా దొంగలు చోరీకి ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లోన్ యాప్ వేధింపులు..

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: లోన్ యాప్ వేధింపులతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన గూడ సతీష్‌రెడ్డి(43) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డని కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు తెలిపారు. మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం సతీష్‌రెడ్డి 10 సంవత్సరాల నుంచి కార్లకు బ్యాంక్ రుణాలను ఇప్పిస్తూ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. నగరంలోని జ్యోతినగర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడి నుంచి కార్లకు వివిధ బ్యాంక్‌ల నుంచి రుణాలు ఇప్పిస్తుండేవాడు. లోన్ యాప్‌ల ద్వారా సతీష్‌రెడ్డి వ్యక్తిగతంగా కొంత రుణం తీసుకున్నాడు. సతీష్‌రెడ్డి ద్వారా కొందరు బ్యాంక్‌లలో రుణాలు తీసుకున్న కస్టమర్లు బ్యాంక్‌లకు ఈఎంఐలు చెల్లించడం లేదు. మరో వైపు లోన్‌యాప్‌లో రుణ భారం ఎక్కువైంది. ఇటీవల లోన్‌యాప్‌ల నిర్వాహకులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని వేధించారు. దీంతో మనస్తాపం చెందిన సతీష్‌రెడ్డి గురువారం ఉదయం తన కార్యాలయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం సతీష్‌రెడ్డిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు వెల్లడించారు. సతీష్‌రెడ్డి భార్య ఆమని ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

● పెద్దపల్లి జిల్లాలో యువకుడి ఆత్మహత్యాయత్నం

కాల్వ శ్రీరాంపూర్/ఓదెల: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ (27) అనే యువకుడు లోన్ యాప్ వేధింపులు భరించలేక బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ ఫైనాన్స్, క్రెడిట్ కార్డ్, రెండు లోన్‌యాప్స్‌లో సుమారు 4,80,000 వరకు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు కట్టాలని మనీ యాప్‌వారు, ఫైనాన్స్ వారు వేధించడంతో డబ్బులు కట్టలేక మనోవేదనకు గురయ్యాడు. దీంతో బుధవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి బయలుదేరి ఓదెల మండలం కొలనూరు రైల్వే స్టేషన్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు గమనించి కరీంనగర్‌కు తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనీ యాప్స్, ఫైనాన్స్ వేధింపుల వల్లనే శ్రీనివాస్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు అతడి అన్నయ్య రాజు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు

సిరిసిల్ల క్రైం, అగస్టు 29: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించిన పోలీసులు 27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. 133 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. గుడుంబా తయారీ పట్ల కఠినంగా వ్యవహ రిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.

వీర్నపల్లి: గుడుంబా రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగంపేట తండా గుడుంబా స్థావరాలపై సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 35 లీటర్ల బెల్లం పానకం, మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేస్తు న్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



వీర్నపల్లిలో బెల్లం పానకాన్ని పారబోయిస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

చీటింగ్‌కి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 28: చీటింగ్ కేసులో సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్ (28)అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేశామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్లలోని సాయినగర్‌కు చెందిన బుట్టం పద్మకు సంబంధించిన భూమిలో బోరు వేసేందుకు డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని, చంపుతానంటూ బెదిరించాడన్నారు. డబ్బులు వసూలు చేసిన తుమ్మ విజయ్‌పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు విజయ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. పెద్దూర్‌కి చెందిన తుమ్మ విజయ్ అనే వ్యక్తి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని ఏవైనా పనులు ఉంటే చేసి పెడుతా అని నమ్మించి ప్రజలను నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు అడిగితే ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని, చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నాడని, ఎవరైనా బాధితులు ఉంటే సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణ సూచించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇద్దరిని గాయపర్చిన కుక్కలు



గాయపడిన బాలుడు

కొడిమ్యాల, ఆగస్టు 29: మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ అనే రెండేళ్ల బాలుడి పై కుక్కలు గురువారం దాడి చేసి గాయపరిచాయి. బాలుడు ఇంటి వద్ద ఆడుకుం టుండగా కుక్క దాడి చేసి కుడి చేతిపై గాయపరిచింది. అలాగే చెప్యాల గ్రామానికి చెందిన ఒక మహిళ కొడిమ్యాల గ్రామానికి రాగా ఆమెను మరో కుక్క దాడి చేసి గాయపరిచింది. దీంతో వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. గ్రామం లో కుక్కలు దాడి చేసి గాయపర్చడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన

ఓదెల, ఆగస్టు 29: పెద్దపల్లి జిల్లాలోని శైవక్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం సామూహిక లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు అభిషేకాన్ని నిర్వహించిన అనం తరం హోమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరై బిల్వపత్రిని సమర్పించి మొక్కులు చెల్లించారు. అలాగే ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు అరెల్లి మొండయ్య, బత్తుల రమేష్, మాజీ ఆలయ కమిటి చైర్మన్ ఆళ్ల రాజిరెడ్డి, మ్యాడగోన శ్రీకాంత్, చింతం మొ గిలి, కర్రె కుమార్, రాపర్తి మల్లేశం, చింతం వెంకటస్వామి పాల్గొన్నారు.



ఆలయంలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం



పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీస్తున్న అధికారులు

మానకొండూర్, ఆగస్టు 29: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని వెల్ది గ్రామంలో గురు వారం రాత్రి పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి వై ద్యులు పోస్టుమార్టం నిర్వ హించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన చందుపట్ల హర్షవర్ధన్‌రెడ్డి-ప్రత్యూషలు హైదరాబాద్ లో నివసిస్తున్నారు వీరికి 35 రోజుల క్రితం నెలలు నిండని పాప జన్మించింది. ఆ పా ప అనారోగ్యానికి గురి కాగా పలు ఆసుపత్రులలో చికిత్స చేయించారు. ఆ చిన్నారి బుధవారం మృతి చెంది. మృతదేహాన్ని స్వగ్రామమైన వెల్దికి తీసుకవచ్చి రాత్రి 11. 30గంటలకు రైతులు పొలాలకు వెల్లే దారి ప్రక్కన పూడ్చిపెట్టారు. గురువారం మృత దేహం పూడ్చి పెట్టిన విషయం గ్రామంలో వ్యాపించగా అనుమానం రావడంతో గ్రా మ కారోబార్ మాశం మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక తహసీల్దార్ రాజేశ్వరీ, సీఐ సదన్‌కుమార్, వైద్యులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. పూడ్చిపె ట్టిన మృతదేహాన్ని వెలికితీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

పాము కాటుకు ఆవు మృతి

ఓదెల, ఆగస్టు 29: మండలంలోని గుండ్లపల్లి అనుబం ద గ్రామం కనికాడిపల్లిలో గురువారం కొట్టే ప్రభాకర్ అనే రైతుకు చెందిన ఆవు పాము కాటుకు గురై మృతి చెందింది. తన ఇంటి సమీపంలో ఆవును కట్టేసి ఉండగా చెత్తలో నుంచి వచ్చిన విష సర్పం కాటు వేయడంతో అ స్వస్థతకు గురైందని, చికిత్స కోసం సంబంధిత అధికారు లకు తెలిపిన కూడా స్పందించలేదని రైతు తెలిపారు. పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

వినియోగదారులకు నాణ్యమైన

విద్యుత్ సరఫరాకు చర్యలు

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, ఆగస్టు 29: అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నామని అన్నారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా ఈ-స్టోర్ విధానాన్ని ప్రవేశపెట్టామని, దీనిలో మొత్తం ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. అందువల్ల క్షేత్ర సిబ్బంది సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన పనులు పూర్తి అవుతున్నాయని వివరించారు. బిల్లింగ్, కలెక్షన్, అంతరాయాలు, ఫిర్యాదుల వివరాలు కమాండ్ కంట్రోల్ లాగా ఒకటే చోట ప్రతి ఒక్కపూర్తి సమాచారాన్ని తెలుసుకొనే వీలుంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నంబర్ ద్వారా లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే సిబ్బంది అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఈ తెలిపారు.

బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

గణేశ్‌నగర్, ఆగస్టు 29: శాతవాహన విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బంది తమ డిమాండ్ల సాధనకు గురువారం ఎస్‌యూ పరిపాలన విభాగం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. పాలక మండలిలో బోధనేతర సిబ్బందికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈహెచ్ఎస్‌ను అమలుపర్చాలని కోరారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షుడు వై.కిషోర్, పి.ప్రసాద్, భీమయ్య, టి.రాజేశ్వరి, నర్సయ్య, ఫసియుద్దీన్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు సంతోష్, మారుతి, శ్రీకాంత్, జగన్, మాధురి, శేఖర్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బోధనేతర సిబ్బంది

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఎప్పుడు..?



కథలాపూర్ జూనియర్ కళాశాల

» పెరుగుతున్న డ్రాపౌట్స్

» ఆకలితో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

కథలాపూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల తుర్తి గ్రామం నుంచి ప్రతీదినం వస్తుంది. అక్కడి నుంచి ఉదయం ఏడు గంటలకు ఒకే ఒక బస్సు ఉండడంతో ఉరుకులు పరుగుల మీద కళాశాలకు చేరుకుని పాఠాలు వినాల్సి ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటల దాకా భోజనం లేకుండానే నీరసం వచ్చినా పాఠాలపైనే శ్రద్ధ పెట్టాల్సిన పరిస్థితి. ఇది కళాశాలలో చదువుతున్న ఆ విద్యార్థిని సమస్యే కాదు సుమారు 400 మంది ఎదుర్కొంటున్న ఇబ్బందికరమైన దుస్థితి. ఇంటి నుంచి భోజనం తెచ్చుకోలేక, కళాశాలలో మధ్యాహ్న భోజనం లేక ఆకలితో అలమటించాల్సిన దైన్య స్థితి.

● దూర ప్రాంతాల నుంచి..

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు బస్సులు, ఆటోల్లో వస్తుంటారు. కళాశాలలో తరగతులు ఉదయం 9 గంటలకే ప్రారంభమవుతున్న నేపథ్యంలో హడావుడిగా విద్యార్థులు చేరుకుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇళ్ల నుంచి ఉదయం 7 గంటలకే లేచి కనీసం ఇళ్ల వద్ద అల్పాహారం కూడా చేయకుండా వస్తుంటారు. సాయంత్రం దాకా భోజనం లేని కారణంగా నీరసంతో పాఠాలు వినలేని పరిస్థితి ఎదురవు తోంది. ఈ కారణంగా కొందరు విద్యార్థులు కళాశాల చదువులను అర్ధాంతరంగానే మానేస్తున్నారు. ఈ క్రమంలో ఏటేటా డ్రాపవుట్స్ పెరిగి పోయి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో 400 మంది విద్యార్థులు చదువు తుండగా ప్రతీదినం వంద మంది విద్యార్థులు గైర్హాజరవుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు 2018లో ఈ సమస్యను అధిగమించడానికిగాను కళాశాలల్లోనూ పాఠశాలల్లో మాదిరిగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ హామీని అమలు చేయలేదు. ఓ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని భోజనం పెట్టాలని ప్రతిపాదించినా హామీ నెరవేరలేదు. కనీసం కొత్తగా కొలువైన సర్కారు మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందనే ఆశతో విద్యార్థులు నిరీక్షిస్తున్నారు.



హోటల్‌లో భోజనం చేస్తున్నా..

నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి మండలం కోనాపూర్ నుంచి కళాశాలలో చదువుకునేం దుకు వస్తున్నా. ఏడు గంటలకు తప్పితే మరో బస్సు లేక పోవడంతో ఉదయం 9 గంటలకు కళాశాలకు చేరుకుంటున్నా. ఇంటి వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉన్నందు వల్ల కథలాపూర్‌లో హోటల్‌లో మధ్యాహ్నం భోజ నం చేసి కళాశాలలో తరగతులకు హాజరవు తున్నా.

- హరికృష్ణ, బైపీసీ ఫస్టియర్



దూర భారంతో అవస్థలు ..

ప్రతీదినం బస్సులో సుమారు 15 కిలో మీటర్ల దూరం ప్రయాణించి కళాశాలకు చేరుకుంటున్నా. ఆకలితో అలమటించి పాఠా లు వింటున్నా. చదువుకోవాలనే ఆసక్తి ఉండ డం వల్ల ఇబ్బందులు ఎదురవుతు న్నప్పటికీ కళాశాలకు వస్తున్నా. రాత్రికి ఇంటికి చేరు కున్నాకే భోజనం చేయాల్సి వస్తోంది. అధి కారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- కొలకాని గంగోత్రి, తుర్తి



విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది..

ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టి అమలు చేస్తే విద్యా ర్థులు డ్రాపవుట్స్ కావడానికి ఆస్కారం ఉండదు. భోజనం పెడితే విద్యార్థుల్లో శారీ రక, మానసిక శక్తి పెరుగుతుంది. ప్రధా నంగా కళాశాలలో విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది. సర్కారు భోజనం ఏర్పాట్లు చేస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

- రాజేశ్, కెమిస్ట్రీ లెక్చరర్

సారూ... నాకు న్యాయం చేయండి

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 29: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్న తనపై ఇటీవల జరిగిన దాడిపై న్యాయం చేయాలని కోరుతూ డీజీపీ, ఎస్సీ కమిషన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. డీజీపీ జితేందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదా, మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్‌లను స్వప్న వినతిపత్రాలు అందజేసింది. తనను పతకం ప్రకారం ఏఐటీయూసీ, సీపీఐ నాయకుడు మడ్డి ఎల్లయ్య గౌడ్, అతని అనుచరులు కులంపేరుతో దూషించి దాడి చేశారని పేర్కొంది. ఎల్లయ్య, అతని కొడుకు, అనుచరులపై కేసు పెట్టినప్పటికి వారిని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త సమాచారం..

ఎలిగేడు: తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తాన్‌పూర్‌లో 28, 29 తేదీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల అండర్ 14, అండర్17 ఆటల పోటీలు విద్యార్థులకు జిల్లాస్థాయి ఎంపిక పోటీల నిర్వహణ విజయవంతంగా ముగిసిందని ఎంఈవో కవిత తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు రూ.5000వేల విలువగల బహుమతులను అందించారన్నారు.

కోల్‌సిటీటౌన్: రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కృష్ణానగర్‌లో గురువారం ఇందిరా మహిళా శక్తి కుట్టుమిషన్ కేంద్రాన్ని కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వీప్రకాష్ ప్రారంభించారు.

పెద్దపల్లి రూరల్: మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడేందుకు సిద్ధంగా ఉండాలని మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ జె సుచరిత, సీహెచ్ స్వప్న అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం శాంతినగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ లిటరసి సంధ్యారాణి, ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం శిక్షణ సెంటర్ మేనేజర్ నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

- మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో గోదావరి మల్టీ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 11వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు పెద్దపల్లి జిల్లా గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్‌కు రాష్ట్రస్థాయి అవార్డును అందజేశారు.

కాల్వశ్రీరాంపూర్/పెద్దపల్లి రూరల్/కోల్‌సిటీ టౌన్: ప్రజ్ఞా వికాస్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో గల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా కేంద్రంలో ఇటీవల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో పెద్దకల్వల నోబెల్ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని అక్షర ప్రథమ బహుమతి సాధించింది. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ముస్కు నాగశ్రీ రెండో స్థానంలో నిలిచింది. గోదావరిఖని రెయిన్‌బో స్కూల్ చెందిన విద్యార్థులు కె.జాహ్నవి(పదవతరగతి) ప్రథమ, వై.ప్రభాత్(8వతరగతి) ద్వితీయస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

రామగిరి: మండలంలోని పన్నూరులో గల మేకల మార్కెట్‌లో మైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరయ్యారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



సుల్తానాబాద్‌లో వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం.. ధర్మారంలో 2కే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, హైదరాబాద్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

సుల్తానాబాద్, ఆగస్టు 29: జిల్లాలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుగ్లాంపల్లి సెయింట్ మేరీస్ పాఠశాలలో గురువారం వేడుకలు నిర్వచించారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 30 మంది వ్యాయా మ ఉపాధ్యాయులకు క్లబ్ సభ్యులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వల్స నీలయ్య, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, రాయల్ల నవీన్, పూసాల రామకృష్ణ, పల్ల అనిల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ షో రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ధర్మారం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను లయన్స్ క్లబ్ ఆ ధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు కొంరయ్య, సంజీవ్‌ను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో గల సాయిమణికంఠ మోడ్రన్ హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి, కరస్పాండెంట్ జైన సురేష్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని: హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్కతో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు
దరఖాస్తు చేసుకోవాలి

జూలపల్లి, ఆగస్టు 29: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రేషన్ కార్డు లేక రుణమాఫీకాని రైతులు తమ దరఖాస్తులను అందజేయాలని మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష మండల రైతులకు సూచించారు. మండలంలోని తెలుకుంట రైతు వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్దాపూర్, కోనరావుపేట గ్రామాలకు చెందిన రేషన్ కార్డులు లేక రుణమాఫీ కాని రైతుల నుంచి ఏవో ప్రత్యూష దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈనెల 30న అబ్బాపూర్ గ్రామ రైతు వేదికలో, 31న కుమ్మరి కుంట గ్రామపంచాయతీ కార్యాలయం, అలాగే సెప్టెంబరు 2న వడుకాపూర్ గ్రామ రైతు వేదికలో, 3న తెలుకుంట గ్రామ రైతు వేదికలో, 4న కాచాపూర్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రత్నాపూర్‌లో కుటుంబ నిర్ధారణ సర్వే..

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో వ్యవసాయశాఖ అధికారులు గురువారం కుటుంబ నిర్ధారణ ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం ప్రకటించిన 2024 రుణమాఫీలో భాగంగా గ్రామానికి చెందిన రైతుల రేషన్‌కార్డులేని కుటుంబసభ్యుల రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డు, ధ్రువీకరణ పత్రాలను స్వీకరించారు. మంథని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ ఆధ్వర్యంలో మండల ఏవో శ్రీకాంత్ సేకరించారు. అనంతరం రుణమాఫీకి సంబంధించిన పత్రాల ను ఆప్‌లో అప్లోడ్ చేశారు. కార్యక్రమంలో ఏఈవో అరవింద్, నవీన్, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి/ధర్మారం ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరుకు నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి 2,061 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినప్పటికీ ధర్మారం మండలం నంది పంప్‌హౌస్‌లోని రెండు మోటార్ల ద్వారా గాయత్రి పంప్‌హౌస్‌కు, అక్కడి నుంచి మిడ్ మానేరుకు 6,300 క్యూసెక్కుల నీటిని, ఎన్టీపీసీ, హైదరాబా ద్, పెద్దపల్లి జిల్లా తాగునీటి అవసరాలకు 437 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. మొత్తం ఔట్ ఫ్లో 8,737 క్యూసెక్కులు ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 16.740 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.

రోడ్డు నిబంధనలు పాటించాలి

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 29: జిల్లాలో వాహనల రద్దీ పెరిగిపోయిందని, రోడ్డు వెంట ఉన్న వ్యాపారులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ సూచించారు. గురువారం రోడ్డును ఆక్రమిస్తూ తగిలించిన సామగ్రి, షెడ్లు, బోర్డులను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. హైవే రోడ్డును ఆక్రమించిన వారి సామగ్రిని తీసివేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డును ఆక్రమించడం వల్ల పార్కింగ్ చేసిన వాహనాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఎస్సై రవికాంత్, కానిస్టేబుల్ మహేందర్ ఉన్నారు.

తల్లిదండ్రుల పోషణ నిర్లక్ష్యం చేస్తే చర్యలు

పెద్దపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల పోషణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలం పైడి చింతలపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపు రెడ్డి తన కుమారుడైన గడ్డం స్వామిరెడ్డి తన బాగోగులు చూసుకోవడం లేదని రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పాటించడం లేదని, గడ్డం స్వామి రెడ్డికి గతంలో బదిలీ చేసినటువంటి దాన సెటిల్‌మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) ను రద్దు చేయాలని దరఖాస్తును సమర్పించారు. దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు నోటీసులు జారీచేసి కలెక్టర్ కార్యాలయంలో విచారణ జరుపగా, గడ్డం స్వామిరెడ్డి పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించారని ధ్రువీకరించారు. దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్)ను రద్దు చేసేందేరే నిర్ణయించారు. గడ్డం బాపురెడ్డి పోషణకు ప్రతీ నెల వారి పిల్లలు స్వామిరెడ్డి, సింగిరెడ్డి లత పదివేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్తర్వులు అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఘనంగా తీజ్ వేడుకలు

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 29: బొందిల కుల సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలో గురువారం తీజ్‌మాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవధాన్యాలు, మొక్కలను తీసుకొని అందరికీ పంచుతూ ఆశీర్వాదం పొందారు. అనంతరం తీజ్‌ను గోదావరిలో నిమజ్జనం చేశారు. బైస జై సింగ్, శంకర్ సింగ్, కిషన్ సింగ్, మల్లయ్య సింగ్, లక్ష్మణ్ బాయ్, జ్యోతిబాయ్, కళ్యాణి బాయ్, గంగాధర పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 29: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు, కవి రాకుమార, స్నేహసాహితీ అధ్యక్షుడు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. అనంతరం కవి రాకుమారను సన్మానించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె కిషన్ ఓజా, అధ్యాపకులు, పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు గౌతమిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మీ, రజిత, ఉన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆర్‌ఎంపీ, పీఎంపీల నిరసన

పెద్దపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాము వైద్యం చేయవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, మెడికల్ కౌన్సిల్ అధికారులు ఆంక్షలు విధించడాన్ని నిరసిస్తూ జిల్లాలోని ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆర్‌ఎంపీలు, పీఎంపీలు మొదట బస్టాండ్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అక్కడి నుంచి కలెక్టరేట్ వద్దకు చేరుకుని ప్రధాన గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి తాము గ్రామాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. అవసరమున్న మేరకు ఇంజక్షన్లు ఇవ్వడంతో పాటు మందులు ఇస్తున్నామని తెలిపారు. ప్రాథమికంగా వైద్య సేవలను అందిస్తున్నామని, తమపై ఆంక్షలు విధించడం పట్ల ఉపాధికి దూరం అవుతున్నామన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆంక్షలను ఎత్తివేయాలని కోరారు.

కళ్యాణ్‌నగర్/కాల్వశ్రీరాంపూర్/ఓదెల/కమాన్‌పూర్: జిల్లాలో ఆర్‌ఎంపీ, పీఎంపీలపై తెలంగాణ వైద్యమండలి దాడులను నిరసిస్తూ జిల్లాలోని గోదావరిఖని, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, కమాన్‌పూర్ మండలాల్లో ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు వైద్యసేవలను నిలిపివేశారు. నల్లబ్యాడ్జ్‌లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కంజాపురం రాజేందర్, ఆర్‌ఎంపీ, పీఎంపీలు సుదర్శన్, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, రమణ, కమాన్‌పూర్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు కొలిపాక శంకర్, ఉపాధ్యక్షులు మధునయ్య, ప్రధాన కార్యదర్శి బర్ల శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.



గోదావరిఖనిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 29: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు31వ వరకు గడువు ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీనర్సయ్య, కోఆర్డినేటర్ మొహమ్మద్ అబ్దుల్ షకూర్ తెలిపారు. దూరవిద్యా కేంద్రాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు వానే తెలిపారు. ఛాయిస్ బేస్ క్రెడిట్ సిస్టం ప్రకారం విద్యార్థులకు విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్కిల్ సంబంధిత కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు జూమ్ యాప్, యూట్యూబ్ ద్వారా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 7382929654 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఖని కవయిత్రి అనూశ్రీకి పురస్కారం

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 29: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గోదావరిఖనికి చెందిన కవయిత్రి అనూశ్రీ గౌరోజు గిడుగు రామమూర్తి స్మారక జాతీయ పురస్కారం అందుకుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గురువారం జరిగిన జాతీయ పురస్కారం వేడుకల్లో అనూశ్రీ గౌరోజు రచించిన తొలి నవల వేదతో జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. కళారత్న బిక్కి కృష్ణ, గిడుగు రామమూర్తి పంతులు ముని మనుమరాలు కాంతికృష్ణ, మల్లెతీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ చేతుల మీదుగా అనూశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

జయ్యారంలో ఉచిత వైద్య శిబిరం

పాలకుర్తి, ఆగస్టు 29: మండలం పరిధిలోని పుట్నూర్ పిహెచ్‌సి వైద్య సిబ్బంది గురువారం జయ్యారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తుండడంతో వైద్య సిబ్బంది నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు. వైద్య శిబిరంలో పిహెచ్‌ఎన్ జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్ వీరేశం, ఏఎన్‌ఎం నగునూరి సరిత, ఆశావర్కర్ వండ్లకొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంధ్యారాణి

పాలకుర్తి, ఆగస్టు 29: బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని రామగుండం నియోజక వర్గం బీజేపీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. నరేంద్రమోదీ, నడ్డా నాయకత్వంలో రోజు రోజుకూ పార్టీ బలపడుతోందని ఆమె అన్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సంధ్యారాణి, సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణలు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అందరూ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు రాయమల్లు, మేరుగు నరేష్, గడ్డం వేణు, గండికోట కుమార్, తిరుపతి, ఊర వెంకటేష్, సంపత్, చింతకింది శ్రావణ్, మంద సంజీవ్, కొమిరే లక్ష్మణ్, కొంకటి శ్రీనివాస్, మబ్బు సాయి కిరణ్, కుమ్మరి శ్రీనివాస్, వాసాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి సారించాలి

రామగిరి, ఆగస్టు 29: విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలని జగిత్యాల కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ అన్నారు. గురువారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల(మంథని)లో నూతనంగా చేరిన విద్యార్థుల ఓరియేంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాకర్, విశిష్ట అతిథిగా ఏసీపీ మడత రమేశ్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నెగటివ్ ఆలోచనలు ఓటమికి అడ్డుగోడలా, పాజిటివ్ గెలుపును అందుకునేలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా సూచించారు. ఫీజు చెల్లింపు తోనే సరిపెట్టకుండా వారి నడవడికపై దృష్టి సారించాలని తల్లిదండ్రులకు హితవు పలికారు. చదువు సంస్కారం వేరుగా ఉండరాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలని లేని పక్షంలో జీవితంలో ఏమి సాధించలేమన్నారు. అనంతరం జాతీయా క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడాల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, డిఇఇ సతీష్ ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వివరాల నమోదుకు మొరాయించిన సర్వర్
-ఇబ్బందులు పడిన రైతులు



ఓదెల రైతు వేదికకు తరలివచ్చిన రైతులు

ఓదెల, ఆగస్టు 29: మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ వర్తించని రైతుల కుటుంబాల వివరాలను గురువారం అప్‌లోడ్ చేసే సమయంలో సర్వర్ మొరాయించడంతో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల రైతులు ఇబ్బందులకు గురయ్యారు. రుణమాఫీ వర్తించని రైతుల వివరాలను, వారి రేషన్ కార్డుల వివరాలు, కుటుంబ వివరాలు అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో రెండు మండలాల రైతులు తమ రుణమాఫీ కోసం అర్హత పత్రాలతో ఉదయం కల్లా రైతు వేదికకు చేరుకున్నారు. 9.30 గంటల నుంచి రుణమాఫీ కోసం కుటుంబాల వివరాలు కంప్యూటరీకరణ చేయాల్సి ఉండగా సర్వర్ పని చేయలేదు. చివరికి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సర్వర్ పని చేయడంతో రైతుల కుటుంబాల వివరాలను అప్‌లోడ్ చేయడం ప్రారంభించారు. కానీ రైతు వేదికలో ఫ్యాన్లు పనిచేయకపోవడం, తాగేందుకు నీరు లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు.

రోడ్డు గుంతలు పూడ్చివేత

జూలపల్లి, ఆగస్టు 29. మండలంలోని పెద్దాపూర్‌లోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డుమార్గం గుంతలు ఏర్పడి విద్యార్థుకు ఇబ్బందిగా మారింది. దీనిపై స్పందించిన అదే పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న సంకెండ్ల లక్ష్మిరాజం గ్రామంలోని ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి, రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో స్వచ్ఛందంగా మొరం పోసి సమస్యను తీర్చడంతో ట్రాక్టర్, యజమానులతో పాటు అటెండర్ లక్ష్మిరాజంకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ కళాశాలలో షీటీమ్ అవగాహన

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 29: గోదావరిఖని మెడికల్ కళాశాలలో గురువారం షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా షీ టీమ్ ఇన్‌చార్జి, ఏఎస్‌ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జన సమీకరణ ప్రాంతాలు, కాలేజీల వద్ద షీ టీమ్ నిరంతరం నిఘా ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినిలు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐ భూమేష్, షీటీమ్ సిబ్బంది, సురేష్, స్నేహలత, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జీవో 22ను కాంట్రాక్టు కార్మికులకు వర్తింజేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన ఏఐటీయూసీ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 29: సింగరేణి కాంట్రాక్టులకు కోల్ ఇండియా ఒప్పందం మేరకు లేదా జీఓ 22 గెజిట్ చేసి అమలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గురువారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలసిన నాయకులు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు శ్రమకు తగిన వేతనాలు అందడం లేదని తెలిపారు. లాభాల్లో వాటా ఇవ్వడం లేదా 20 శాతం బోనస్ చెల్లించేలా చూడాలని కోరారు. 2022 సెప్టెంబరు లో కార్మిక సంఘాలతో జరిగిన ఒప్పందాలు అమలు అయ్యేలా సింగరేణికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణి హాస్పిటల్స్‌లో కాంట్రాక్టు కార్మికులకు వైద్యం, ఈఎస్‌ఐ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎంని కోరారు. ప్రమాదాల్లో మరణించే కాంట్రాక్టు కార్మికులకు కోల్‌ఇండియాలో చెలిలస్తున్న విధంగా 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఖాళీ క్వార్టర్‌లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. క్యాటగిరీ ఆధారంగా వివిధ విభాగాల కార్మికులకు హైస్కిల్డ్, స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓబీలలో స్థానికులకు మాత్రమే ఉద్యోగాల్లోకి తీసుకోవడం, గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంట్రాక్టు కార్మికులకు ఓటు వినియోగించుకునేలా యాజమాన్యాన్ని ఆదేశించాలని నాయకులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్షుడు బుర్ర తిరుపతి, సెక్రెటరీ ప్రధానకార్యదర్శి అక్బర్‌అలీ ఉన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

ఆర్జీ-2 జీఎం ఆఫీస్ ఎదుట సీఐటీయూ ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 29: దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ శ్రేణులు ఆర్జీ-2 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేశాయి. అనంతరం 13 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికార ప్రతినిధికి అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచి సెక్రెటరీ ప్రవీణ్, జిల్లా కమిటీ నాయకులు ఉల్లి మొగిలిలు మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘాలకు ఇప్పటి వరకు ఎందుకు వినతిపత్రాలు ఇవ్వలేదని, సేఫ్టీ సమావేశాలు, అధికారిక కార్యక్రమాలకు ఆసంఘాలను ఎందుకు పిలవడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. గుర్తింపు పత్రాలు ఇచ్చే వరకు అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలు సింగరేణికి బకాయిలు పడిన 30వేల కోట్లు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. లాభాల వాటాను ప్రకటించి, 35% వాటా కార్మికులకు చెల్లించాలని, మస్టర్లు నిండి న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సీఎంపీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేబీసీసీఐ ఒప్పందం మేరకు అలవెన్స్‌లపై ఐటీ మాఫీ చేయాలని, అన్ని కార్మిక సంఘాలతో స్ట్రక్చర్ సమావేశాలకు నిర్వహించి సమస్యలు పరిష్కరించేలా దృష్టి సారించాలని కోరారు. ఈధర్నాలో కుంట ప్రవీణ్, ఉల్లి మొగిలి, ఎస్ వెంకన్న, ఎస్ రాజన్న, సంపత్‌కుమార్, రాంప్రసాద్, శ్రీహరి, శ్రావణ్, నరసింహ, రమేష్, జగదీష్, రాకేష్ పాల్గొన్నారు.



ఆర్జీ-2 అధికార ప్రతినిధికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

2 నుంచి దశల వారీ పోరాటాలకు సమాయత్తం

- లాభాలు ప్రకటించాలి, 35శాతం వాటా ఇవ్వాలి
- గుర్తింపు ఎన్నికలను మళ్లీ నిర్వహించాలి
- టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం

గోదావరిఖని, ఆగస్టు 29: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 2 నుంచి దశల వారి పోరాటాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నది. యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్ణయాలను గురువారం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ప్రకటించారు. సింగరేణి వ్యాప్తంగా 11డివిజన్లలో సభ్యత్వ నమోదు ప్రక్రియ, పిట్, డివిజన్ కమిటీల ఎన్నికలను సెప్టెంబరు 15లోగా పూర్తి చేయాలని తీర్మానించారు. లాభాలను తక్షణమే ప్రకటించి, 35శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 2న సింగరేణి వ్యాప్తంగా గనులపై అధికారులకు వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణిలో రక్షణ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబరు 25న కొత్తగూడెంలోని కేంద్ర కార్యాలయం ఎదుట నిరసన తెలపనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లోపు గుర్తింపు పత్రం పొందని, లేకపోతే చట్ట ప్రకారం గుర్తింపు యూనియన్ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని, ఇంజనీరింగ్, డిప్లొమా, వృత్తిశిక్షణ కేంద్రాలను ప్రారంభించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా వైద్యశాలల్లో స్పెషలిస్టు వైద్యులను నియమించాలని, సిబ్బంది నియామకాలను తక్షణమే పూర్తి చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనట్లు పేర్కొన్నారు. గోదావరిఖనిలో నిర్మిస్తున్న క్యాత్‌ల్యాబ్ పనుల్లో వేగం పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాల నుంచి కోత విధిస్తున్న ఆదాయ పన్నును సింగరేణి యాజమాన్యమే చెల్లించాలని, పెర్క్స్‌పై విధించిన ఆదాయ పన్నును కార్మికులకు తిరిగి చెల్లించాలని కోరుతామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే ప్లేడేలను ఎలాంటి కోత లేకుండా ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ 240 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకోవడానికి వడ్డీ లేని రూ.20లక్షల రుణాన్ని కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు జరిగే వరకూ గతంలో గుర్తింపు పొందిన టీబీజీకేఎస్‌తోనే యాజమాన్యం సంప్రదింపులు జరపాలని సమావేశం డిమాండ్ చేసింది. సింగరేణి కార్మికులకు 100శాతం కారుణ్య నియామకాలు అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలుపరచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో 65మంది కేంద్ర కార్యవర్గ నాయకులు, 11డివిజన్‌లో ఉపాధ్యక్షులు పాల్గొన్నట్లు మాదాసు రామమూర్తి వెల్లడించారు.